కామెడీ కథ

# సెట్ కుదిరింది

సూరిబాబుకి ఎంతో దిగులుగానూ అంతకన్నా ఎక్కువ టెన్షన్‌గా వుంది.

ఎల్లుండే ఇంగ్లీష్ పరీక్ష. ఇప్పటికే రెండుసార్లు ఇంగ్లీషులోనే ఫెయిలయ్యాడు. ఈసారైనా గట్టెక్కకపోతే హోటల్లో సప్లయర్ డ్యూటీ టేకప్ చేయాల్సి వుంటుందని ఫైనల్ వార్నింగ్ ఇచ్చాడు తండ్రి. ఆయన ఒక్కసారి చెబితే మరోసారి చెప్పనే చెప్పడు. హోటల్ కూడా ఆయనదే కాబట్టి.. ఆయన మాట అక్షరాలా జరిగి తీరుతుంది.

పైగా ఇంగ్లీష్ సబ్జెక్టు... ను ఎంత చదివినా ఎందుకో అస్సలు బుర్రకెక్కదు. చిన్నప్పటినుంచీ తెలుగు మీడియంలో చదవడ వల్లనే కదా ఇవాళ ఈ కష్టమొచ్చింది! ఇందులో పెద్దాయన తప్పేమీ లేదు. ఆయనకి చిన్నప్పుడు కూడా ఇంగ్లీషు సరిగ్గా రాదు. అందువల్లే తనని తెలుగు మీడియంలో పడేశాడు.

సరే అయిందేదో అయింది. ఈసారి తప్పక పాస వ్వాలి... అని ఆరోజు పన్నెండో సారి నిర్ణయించుకున్నాడు.

ఆ ఇల్లు పెద్దదే. కింద హోటల్ నడుస్తూం టుంది. పై పోర్షన్‌లో సూరిబాబు వాళ్లుంటారు. ఆపైన డాబా, అక్కడొక గడ్డులాంటి గదీ వున్నాయి.

ఇప్పుడు సూరిబాబు ఆ గది ముందు కూర్చుని గైడ్ తెరిచాడు. సాయంత్రం కాబట్టి చల్లగా వుంది. అతను ఒక పేజీ దగ్గర ఆగి ఆ సమాధానం చదవబోతుండగా, రివ్వున ఎక్కడనుంచో ఒక రబ్బరు బంతి విసురుగా వచ్చి అతని మాడును ఢీకొని పక్కన పడిపోయింది.

ఆ దెబ్బకి సూరిబాబు కళ్లు గిర్రున తిరిగాయి. జరిగిందేమిటో అర్థం చేసుకోడానికి నాలుగు క్షణాలు పట్టింది. అసలే జవాబులు బుర్రకెక్కక చిరాగ్గా వుంచే, మధ్యలో ఈ గోలొకటి. ఒళ్లు మండి సూరిబాబు చివ్వున లేచి పిట్టగోడ వద్దకు వచ్చి చూశాడు.

పక్కింటి డాబాపై తొంగిచూస్తూ నిలబడ్డ ఎనిమిదేళ్ల కుర్రాడు... అడుగు ముందుకేస్తూ ''అంకుల్... బాల్'' అని అరిచాడు.

వాడి వెనకే వాడి ఇద్దరు ఫ్రెండ్స్ సూరిబాబు వంకే చూస్తున్నారు.

బుర్ర వేడెక్కింది చాలక బాల్ ఇవ్వమని అడుగుతున్నాడు. ఎంత పొగరు! ఇవ్వనుగాక ఇవ్వను అని మనసులో అనుకుంటూ ''ఇవ్వడతా'' అన్నట్టు చెయ్యెత్తి పైకి చేసి వెనుదిరిగి వచ్చాడు.

బాల్ తీసుకుని కుర్చీలో కూర్చున్నాడు. 'రబ్బరు బంతి కాబట్టి సరిపోయింది. అదే కార్కు బంతయితే డిప్పకాయ ఫట్‌మనేదే' అనుకుంటూ, ఓ చేతిలో బాల్ వుంచుకునే, మరో చేత్తో గైడ్ అందుకుని మళ్లీ చదువులో లీనం కావడానికి ప్రయత్నించబోయాడు.

చెవి దగ్గర 'చిటుక్...చిటుక్' అనే సౌండ్ విని పించి పుస్తకం దించి కళ్లెత్తి చూసాడు.

అంతే! డీటీఎస్ సౌండ్ సిస్టమ్‌లో ఎక్కడో వెయ్యి సితార్‌లు మోగినట్టు, ఆకాశం నుండి లారీ లక్షల బంతిపూలు కళ్లెదురుగా వాన కురుస్తున్నట్టు విచిత్రానందకర అనుభూతి ఒకటి సూరిబాబు హృదయంలో అర్జంటుగా కలిగింది.

దానితో అతను చిన్నగా పెదవులు విప్పి, ఇంకా చిన్నగా నవ్వాడు. అది అతని ఆనందానికి సంకేతమన్నమాట.

సూరిబాబు హృదయం అలా సంతోషంతో ఉప్పొంగిపోవడానికి కారణం, ఎదురుగా చిటికెలు వేస్తూ నిలుచున్న ఆ అప్సరస లాంటి సుందరి.

ఆ సుందరి చిటికెలు వేయడం ఆపి, రెండు చేతులెత్తి అతని మొహంపై గట్టిగా చప్పట్లు కొట్టింది.

''ఆ'' గొర్రెలా తలాడించి, గుడ్లు మిటకరిస్తూ చూశాడు.

''ఏ లోకంలో వున్నావు బాస్?'' అందా అమ్మాయి.

అదిరిపడి చూశాడు. కిలాడీలా వుందే అనుకుంటూ ''ఏంటి?'' అన్నాడు.

''ఏమిటి సంగతి! అలా చూస్తున్నావ్'', నడుము మీద చేయి వుంచుకుని అంది.

'చూడక ఏం చేయను? ఇంత సూపర్ ఫిగర్ వుంటే' అనబోయి, భయంతో ''అబ్బే ఏంలేదు అసలేం లేదు'' అన్నాడు ఇకిలిస్తూ.

''ఏంలేదా? ఇంత సూపర్ ఫిగర్‌ని పట్టుకుని ఏం లేదంటున్నావ్. నువ్వేం మగాడివయ్యా బాబూ'' అంది.

''అదీ.. అదీ.. మీరు భలే తమాషాగా మాట్లాడుతున్నారే! తమాషాగా మాట్లాడ్డం ఓ కళ'' అన్నాడు ఏదో ఒక సొల్లు వాగుడు కంటిన్యూ చేయాలని.

''సొల్లు వాగుడు కూడా ఓ కళేగానీ, చిన్న పిల్లల్ని ఏడిపించడం ఎక్కడ నేర్చావ్?''

అయోమయంగా చూశాడు. ''ఆ?'' అన్నాడు అర్థంగాక.

''బాల్ ఇవ్వడం లేదంటగా? ఏం?''

ఇప్పుడర్థమైంది సూరిబాబుకి విషయం ఏమిటో.

''అదేంటంటే, బాల్ వచ్చి నా తలకి తగిలింది మరి. తప్పుగదా! కార్కు బాలయితే నా పుర్రె పగిలిపోయుండేది కదా!''

''అలా జరగలేదు కదా! బాల్ ఇచ్చేసి వుండొచ్చు కదా!''

''అంతా మనమంచికే అంటే ఇదే మరి'' అన్నాడు అవకాశం దొరికినందుకు సంతోషిస్తూ.

''ఈ డబుల్ మీనింగ్ డైలాగులంటే నాకు ఎలర్జీ. సూటిగా ఏడు'' అంది చిరాగ్గా.

''అదే.. బాల్ అడగ్గానే ఇచ్చేసుంటే, మిమ్మల్ని ఇలా చూడగలిగి వుండేవాణ్ణా!'' అన్నాడు సమయస్ఫూర్తిగా మాట్లాడగలుగుతున్నందుకు ఉబ్బిపోతూ.

''ఏడిశావ్... నువ్వూ నీ బోడి కాంప్లిమెంటూనూ. టైం వేస్ట్ చేయక ఆ బాల్ ఇటివ్వు'' విసుగ్గా చెప్పింది.

ముఖం చిన్నబుచ్చుకుంటూ బంతిని ఆమె చేతిలో పెట్టాడు. ఆ సమయంలో ఆమె మృదువైన అరచేతికి అతని చేతివేళ్లు తగలడంతో... చిన్నగా షాక్ తగిలినట్టు మెలికలు తిరిగిపోయాడు పరవశంగా.

బాల్ విసురుగా అందుకుని సూరిబాబు నెత్తి మీద టప్పుమని కొట్టి ''ఈసారి బాల్ ఇటుగానీ



వస్తే...'' వేలెత్తి ఏదో చె ్పబోతుంటే చేతులు జోడించి చెప్పాడు సూరి ాబు ''నేనే పువ్వుల్లో పెట్టి తెచ్చిస్తా''

''గుడ్'' అంటూ వెనక్కి తిరిగిందా అమ్మాయి.

సూరిబాబు కన్నార్పకు ా ఆమెవంకే చూస్తు న్నాడు.

బ్లూ జీన్స్ ప్యాంట్ మీ వైట్ టాప్ వేసిన ఆ సుందరి చకచకా నడుస్తూ ె ట్లు దిగిపోయింది.

★ ★ ★

''ఏడీ నీ కొడుకు. ఏ సినిమాకైనా వెళ్లమని డబ్బులిచ్చి పంపావా?'' అ తారం అనుమానంగా చూశాడు భార్య వైపు.

''లేదు. నేనే రిక్షా వేసుక ) వెళ్లి అడ్వాన్స్ బుకిం గ్‌లో టిక్కెట్టు కొనుక్కొచ్చి ఇచ్చాను''. సీరియస్‌గా బదులిచ్చింది లలితాంబ.

చురుగ్గా చూశాడు. ''అ ా జరిగినా నేనేం ఆశ్చ ర్యపోను. అలా నువ్వు వాడి సినిమాలకీ, షికార్లకీ పంపబట్టే కదా ఇలా ఒక్కో బ్జెక్టును మూడుసార్లు రాస్తున్నాడు. వాడి క్లాస్‌మేట ంతా డిగ్రీలు పూర్తిచే స్తోంటే, వాడు మాత్రం ఆ ంటర్‌లోనే తన్నుకుం టున్నాడు'' అన్నాడు అవతా ం.

''ఎప్పుడూ ఎవరో ఒకర తిట్టకపోతే మీకు మనశ్శాంతిగా ఎలా వుంట ంది గనక'' సణి ంది ఆవిడ.

''ఇంతకీ ఎక్కడ వాడు?''

''పగలూ రాత్రీ అనకుండా ఆ మేడ మీద గది లోనే కూర్చుని చదువుకుంటున్నాడు. పాపం వాడి అవస్థ వాడిది'' సానుభూతిగా పలికింది.

''నేన్నమ్మను. నాకే మస్కా కొట్టేవాడు, నిన్ను మాయ చేయడం వాడికెంతసేపు! ఇప్పుడే వెళ్లి చూసొస్తా అసలు సంగతేమిటో''

పిట్టగోడ దగ్గర కుర్చీలో కూర్చుని, పక్కింటి వైపు చూస్తున్న సూరిబాబు, చప్పుడు చేయకుండా వచ్చిన తండ్రి రాకను పసిగట్టలేకపోయాడు.

అవతారం కాసేపు అక్కడే నిలబడి చూశాడు. అంతలో పక్కింటి జీన్స్ అమ్మాయి డాబాపైకి వచ్చి పూలకుండీల్లోని గులాబీల వద్ద నిలబడింది.

సూరిబాబు సడెన్‌గా నిటారుగా అయిపోయి, పుస్తకం ఎత్తి పట్టుకుని, పుస్తకం పైనుండి ఆవిణ్ణే తొంగిచూడ్డం మొదలెట్టాడు.

ఆ అమ్మాయి ఎటు వెళితే అటువైపే తిరిగి చూస్తున్న సూరిబాబు, ఎదురుగా తండ్రిని చూడ గానే బిక్కచచ్చిపోయాడు. సర్దుక్కూర్చుని నోటి కొచ్చిన ఆన్సర్ బిగ్గరగా చదవసాగేడు.

''ఏం బాబూ... బాగా స్టడీ చేస్తున్ న్నావే?'' అన్నాడు ఎత్తిపొడుపుగా.

''అవును.. అవును నాన్నా..'' తడబడ్డ సూరిబాబు.

''నువ్వు స్టడీ చేసేదేంటో నాకు తెలుసు తిక్క వేషాలేయకుండా వుంటేనే నీ బాడీకి అన్నాడు.

''ఏంటి నాన్నా.. నువ్వనేది నాకేం అర్థం ట్లేదు'' అమాయకంగా అడిగాడు సూరిబాబు.

''నువ్వర్థం చేసుకోవాల్సిందొకటి నాయనా. ఇంటర్‌లో ఇన్నేసి సార్లు డింకీలు కొ డికి ఏ పిల్లా లైన్లో పడదు. వృథా ప్రయత్ మాని, ముందు ఎగ్జామ్ బాగా రాయి. ఆ తరు తీరిగ్గా లైనేద్దువుగానీ''

సూరిబాబుకి ఉక్రోషం పొడుచుకొచ్చిం ఆఫ్టరాల్ ఒక్క సబ్జెక్టులో పాస్ కాలేనంత మా తననెంత చులకనగా చూస్తున్నాడీయన. అ తనేంటో, తన టాలెంటు, కెపాసిటీ ఏంటో ఈ నకి తెలీడం లేదు. అందుకే ధైర్యం చేసి తం మాటని ఖండించాలని నిర్ణయించుకున్నాడు.

''నాన్నా! అలా నన్ను టీలో ఈగలాగా తీసి యకు. నేను సాధించాలనుకుంటే ఏదైనా సాధించి తీరతాను''

''తెలుస్తూనే వుంది. ఇంగ్లీష్ పరీక్ష...''

**కోలపల్లి ఈశ్వర్**

ఆయన మాటని మధ్యనే తుంచేస్తూ, అరచేతిని ఎత్తి ఆపమన్నట్లుగా గర్జించేశాడు సూరిబాబు.

"ఈ ఒక్క విషయం వదిలెయ్. ఈసారి కూడా ఫెయిలయితే హోటల్లో కౌంటర్ మీద కూర్చుంటానికి ఒప్పుకుంటున్నాను" చేయి చాచి ప్రామిస్ చేస్తున్నట్టుగా చెప్పాడు.

"ఏసీశావ్. కౌంటర్ మీద కూర్చొని, డబ్బులు లెక్కేసి సినిమాలకి చెక్కేద్దామని కలలు గంటున్నా

## టైమ్ బాగాలేదు!

ఏక్ ఛోటీసీ లవ్ స్టోరీ సినిమా కాంట్రవర్సీతో ఈమధ్య నానా అవస్థలు పడిన మనీషా కొయిరాలా టైమ్ బాలేదంటున్నారు ఆమె సన్నిహితులు. ఈ సినిమా గోల ఇలా వుంటుండగా- 'పైసా వసూల్' చిత్రం షూటింగ్‌లో గుర్రంబండిపై నుంచి కిందపడిపోయి హాస్పిటల్ పాలయింది మనీషా. మైనర్ గాయాలతోపాటు హెయిర్‌లైన్ ఫ్రాక్చర్స్ కూడా వున్నాయట. కొంత కాలం విశ్రాంతి తీసుకోమని డాక్టర్లు సలహా ఇచ్చేసరికి ఇంట్లో ఇప్పుడు గోళ్లు గిల్లుకుంటూ కూర్చోవాల్సి వచ్చింది. ష్...

వేమో. అవన్నీ జరగవు ఫెయిలైతే అంట్లు తోమాల్సి వుంటుంది" ఖరంగా చెప్పాడు అవతారం.

"అన్యాయం నాన్నా.. ఫెయిలైతే సప్లయర్ జాబ్ ఇస్తానన్నావు" ఏడుపు ముఖం పెట్టాడు సూరిబాబు.

"అలా రా దారికి. తెలివి హోటేటల్లో నేను నీ అబ్బన్న సంగతి మరచిపోకు"

"అలాగే. నా కోరికా అదే. అంతగొప్ప తెలివితేటలున్న తండ్రికి కొడుకు నేనేమీ తక్కువ కాదని నిరూపించుకోవాలని.. నా శక్తి సామర్థ్యాలు ఏపాటివో నీకు తెలియజెప్పాలని.."

"అయితే ఏం చేస్తావంటావ్?" అసహనంగానూ, ఆసక్తిగానూ అడిగాడు అవతారం.

"నా చదువుతో నిమిత్తం లేకుండా, ఒక అమ్మాయి నన్ను ప్రేమించేలా చేస్తాను" ధైర్యంగా చెప్పాడు సూరిబాబు.

అవతారంకి మహా ఆశ్చర్యంగా వుంది. సూరిబాబు తనతో వాదులాటకి దిగటం కొత్తేమీ కాదు కానీ, ఇలా ఛాలెంజ్ చేయడం మే వింతైన విషయం.

"ఆ పక్కింటమ్మాయి గురించేనా. నువ్ మాట్లాడుతున్నది?" అడిగాడు అవతారం.

"కావచ్చు. ఏం బాగా లేదా?" ప్రశ్నించాడు సూరిబాబు.

"బాగానే వుంటది. వయసులో వుంటే గాడిద పిల్లకూడా అందంగానే వుంటది"

"అదిగో. అదే వద్దుమరి. నాకు సంబంధించిన వ్యక్తిని అలా అవమానపర్చకూడదు" బాధగా అన్నాడు సూరిబాబు.

"అబ్బో.. నీకు సంబంధించిందా? వాళ్లు ఆ ఇంట్లో అద్దెకి దిగి రెండురోజులు కూడా కాలేదు. ఆ సంగతి తెలుసా?"

"అవన్నీ నీకెందుకు నాన్నా? నువ్వు నీ పనిలో వుండు. నేను నా పనిలో వుంటా. పరీక్ష రిజల్టు వచ్చిన రోజే, నా ప్రేమ పరీక్ష రిజల్టూ నీ ముందుంచుతా. సరేనా?" అన్నాడు సూరిబాబు ధీమాగా.

"ముందు ఈ పరీక్ష కానీ" అన్నాడు అవతారం.

"మళ్లీ మొదటికి రావద్దు. అన్నట్టు, నేను ఆ పరీక్షలో విజయం సాధిస్తే ఏం చేస్తావు?"

"నీ పెళ్లి చేస్తా" అంటూ వెనుదిరిగాడు అవతారం.

"థాంక్స్. ఆ మాట మీదే వుండు నాన్నా.." అరిచాడు సూరిబాబు.

పోతున్నవాడలా ఆగి వెనక్కి చూసి చెప్పాడు అవతారం...

'జాగ్రత్త



రోయ్. హీరో వేషాలేసి విలన్ల చేతిలో తన్నులు మాత్రం తినకు. ఆపై నిన్ను కాపాడుకోలేక నే అవస్థలు పడాలి"

"డోంట్ వర్రీ నాన్నా" అంటూ ప్ర అందుకున్నాడు సూరిబాబు.

★ ★ ★

సూరిబాబుకి ప్రపంచమంతా ఎంతో ఉన్నట్టనిపిస్తోంది.

ప్రేమిస్తే ఎన్నో కష్టాలు పడాలి. అంతా అయ్యాక తల్లిదండ్రులు ఆ ప్రేమను ఒప్పుకోవడం అనేదే పెద్ద కష్టం. కానీ తన కథ అందుకు భిన్నంగా, త్రంగా వుంది.

ఆ అమ్మాయి పేరైనా తనకి తెలియదు. మాత్రం తన ప్రేమకి పచ్చజెండా ఊపేశాడు.

ఎందుకో సూరిబాబుకి తన ప్రేమ ఫలిస్తుందనే నమ్మకం బాగానే వుంది.

ఇంక ఆ అమ్మాయికి దగ్గరవడమే వుంది. అవుతుంది అవుతుంది... ఎందుకవదు

తను కూడా అందంగానే వుంటాడు. పేద కాదు. ఉద్యోగం వెదుక్కోవాల్సిన పనిలేదు. రెడీగా వుంది. కాకపోతే ఆ జాబ్ ఏమిటన్న ఆవిడకి తెలియనివ్వకూడదు. అంతే!

ఇంక భయమెందుకు? ఈ పరీక్షలో ఫెయిలయితే నష్టం ఏదీ లేదుగా! ప్రయత్నిస్తే పోయే

ఇలా ఆలోచించుకున్న సూరిబాబుకి డలేని ధైర్యం వచ్చేసింది.

ఇంక సమయం కోసం వేచి చూడాల్సిన గేదు. అతని కలలు నిజమయ్యే క్షణం నట్టుగా బయటనుండి మరోసారి బాల్ రివచ్చి అతని తలని తాకింది.

"అమ్మో" అని అరుస్తూ చుకు పడిపోయాడు సూరిబాబు.

★ ★ ★

సోఫాలో కాలుమీద కాలు వేసుకుని పడుకుని టీవీ చూస్తోంది స్వీటీ ముద్దుపేరుగల సింధూజ.

ఎదురుగా తలుపు తట్టిన దుకి మండిపడి "గుడ్డివాళ్లా వచ్చింది! తలుపులు తెరిచే వున్నాయి" అంటూ తల తిప్పి చూసింది.

ఎదురుగా సూరిబాబు బ్యాండేజ్‌తో కనిపించాడు.

చటుక్కున లేచి కూర్చుని ఆశ్చర్యంగా చూస్తూ "ఏమిటీ?" అంది.

స్వీటీ ముందుకి వచ్చి నిలబడ్డ సూరిబాబు, పైజామా జేబులోనుండి బాల్ తీసి స్వీటీ చేతిలో పెట్టాడు.

"ఏంటీ... బాల్ మళ్లీ పడిందా?"

"అవునండీ. అందుకే తెచ్చి ఇస్తున్నాను"

అన్నాడు.

‘‘ఆ కట్లేమిటి?’’ అడిగింది స్వీటీ.

‘‘ఈ బాల్ తగిలి నా తల పగిలింది. మూడు కుట్లు వేశారు’’ విచారంగా, దీనంగా చెప్పాడు.

‘‘అయ్యో పాపం.. సారీ అండీ’’ అంటూ లేచిన స్వీటీ... ‘‘అలా కూర్చోండి’’ అంది.

‘‘ఇప్పుడే వస్తాను’’ అంటూ లోనికెళ్లి జ్యూస్ తీసుకుని వచ్చింది స్వీటీ.

‘‘మీకు జ్యూస్ బాగా ఇష్టమా?’’ అడిగాడు.

‘‘ఛీ ఛీ... నిమ్మరసం ఎవడు తాగుతాడు! మీకోసం తెచ్చాను’’

కొంత బాధపడ్డా, తీసుకున్నాడు సూరిబాబు, మాట్లాడ్డానికి అవకాశం దొరుకుతుందని.

★ ★ ★

ఈ ‘దెబ్బ’తో సూరిబాబు-స్వీటీల మధ్య స్నేహం అంకురించినట్లైంది. వాళ్ళిద్దరూ మంచి ఫ్రెండ్ కావడానికి పదిరోజులు కూడా పట్టలేదు.

ఈలోగా సూరిబాబు పరీక్ష కూడా రాసి వచ్చాడు.

రోజూ డాబామీద చేరి గంటల తరబడి మాట్లాడుకుంటున్నారు సూరిబాబు స్వీటీ.

ఇలా ఒక నెలరోజులు గడిచిపోయాయి.

సూరిబాబు రిజల్ట్స్ వచ్చాయి మరికొన్ని రోజులకి.

‘‘నాన్నా!’’ పిలిచాడు సూరిబాబు తలవొంచుకుని.

స్టోర్‌రూమ్‌లో నిలబడి సరుకులు లెక్క చూస్తున్న అవతారం ‘‘ఏమిటీ ఇలా వచ్చావ్?’’ అన్నాడు అతన్ని చూడకుండానే.

‘‘ఈరోజు పేపర్ చూశారా’’

‘‘సరేలే. అంతా మంచే జరుగుతుంది. నిన్ననే ఇద్దరు సప్లయర్లు పని మానేశారు. ఫెయిలయ్యావుగా.. పనిలో చేరు’’

‘‘అలాగే నాన్నా. మరి ఆ సంగతో?’’

‘‘ఏ సంగతీ?’’

‘‘అదే నా ప్రేమ పరీక్ష సంగతి’’

‘‘ఓహో! అదొకటుందా ఇంటర్ పాసయ్యే యోగమే లేదు. నిన్నెవత్తె నా ప్రేమించేది?’’ అంటూ వెనక్కి తిరిగాడు అవతారం.


‘‘చాల్లెండి. ఏదో వంకతో అవతలివాళ్లని అవమానించడమేగా మీకు తెలిసింది. కన్నకొడుకు ప్రయోజకుడై ఒక మంచి పని చేశాడు. కనీసం మెచ్చుకోలుగా ఓ మాటైన అందామని లేదు’’ అందుకుంది అప్పుడే అక్కడికి వచ్చిన లలితాంబ.

‘‘నువ్వూ వచ్చావా! ఇంతకూ ఏమిటో ఆయన చేసిన ఘనకార్యం?’’ ఎగతాళిగా అన్నాడు అవతారం.

‘‘మంచి పిల్లను చూసుకున్నాడు. అందం,

## కన్నడంలో సాక్షి

తెలుగులో టాప్ హీరోయిన్ స్థాయికెదిగి కొన్ని వివాదాలతో సడెన్‌గా కనుమరుగైంది గ్లామరస్ స్టార్ సాక్షి శివానంద్. ఇప్పుడామె కన్నడంలో బిజీ బిజీగా వుందని తాజా సమాచారం. కన్నడంలో ఉపేంద్ర, రవిచంద్రన్, యోగేశ్వర్ లాంటి ప్రముఖ హీరోలకి జంటగా నటిస్తోంది. తన కెరీర్‌ని అక్కడ జాగ్రత్తగా ప్లాన్ చేసుకుంటోందని ఆమె సన్నిహితుల ఉవాచ. మంచిదే కదా!



కుటుంబం అన్నిట్లోనూ అమ్మాయి ఒకే. నాకు బాగా నచ్చింది. ఇంక మిగతాది మీరే ఆలోచించాలి’’ అందావిడ ఆనందంగా.

అవతారం నివ్వెరపోయాడు ఆ మాటలకి. వీళ్లిద్దరికీ పిచ్చిగానీ ఎక్కలేదు కదా అనుకున్నాడు.

‘‘ఎవరా అమ్మాయి? ఏమిటంటి ప్రేమనా?’’ అడిగాడు కోపంగా.

‘‘అవునాన్నా.. ఆరోజు నేను సీరియస్‌గా చేసిన ఛాలెంజ్‌లో నేను. ఆ అమ్మాయి నన్ను ప్రేమించేలా చేసుకున్నాను. ఇప్పుడు మీరే నా మాట నిలబెట్టాలి’’

అవతారంకి కళ్లు తిరుగుతున్నట్టుగా వుంది.

‘‘అప్రయోజకుడికి పిల్లనెలా ఇస్తార్రా. నీకేముందని? ఇంటరే పూర్తికాలేదు. ఉద్యోగం, చదువూ లేని నిన్ను అల్లుడిగా ఎలా ఒప్పుకుంటార్రా వాళ్లు?’’ తల బాదుకున్నాడు.

‘‘తప్పకుండా ఒప్పుకుంటామండీ!’’ అప్పుడే అక్కడికొచ్చిన స్వీటీ తండ్రిని చూసి మరింత బేజారయిపోయిన అవతారం జుట్టు పీక్కున్నంత పని చేశాడు.

‘‘అది సరే. ఇంతకీ మీ అమ్మాయేం చదివింది?’’ చిరాకు పడుతూ అడిగాడు.

స్వీటీ తండ్రి పెద్దగా నవ్వాడు.

‘‘చదువులదేముందండీ తీరిగ్గా చదువుకోవచ్చు. ఆస్తిపాస్తుల్లో మీకేమీ తీసిపోము. అమ్మాయి, అబ్బాయీ ఒకరినొకరు ప్రేమించుకున్నారు. పైగా అన్ని విషయాల్లోనూ ఈడూ జోడూగా వున్నారు’’

‘‘అది సరేనయ్యా.. ఇంతకీ పిల్లేం చదివింది?’’ అరిచాడు అవతారం.

‘‘పదవ తరగతి... ఇంకా పూర్తికాలేదు. ఐదేళ్లుగా ప్రయత్నిస్తోంది. ఐదు సబ్జెక్టులు పూర్తయ్యాయి. ఇంక ఒకే ఒక్క సబ్జెక్టు మిగిలింది. అదికూడా ఈ సంవత్సరం పూర్తవుతుందిలెండి’’

అవతారం దభేల్మని విరుచుకు పడిపోయాడు.

★ ★ ★

హోటల్ బృందావన్.

కౌంటర్ మీద కూర్చుని కస్టమర్లిచ్చే బిల్స్ సంగతి చూసుకుంటున్నాడు అవతారం.

ఒక మూల కూర్చుని కస్టమర్లు ఆరగించిన ఐటమ్స్‌కి బిల్స్ రాస్తున్నాడు సూరిబాబు.

అతని పక్కనే ఇంగ్లీష్‌గైడ్ పేజీలు ఫ్యాన్ గాలికి రెపరెపలాడుతున్నాయి.

పై వాటాలో అత్తయ్యకి వంటింటిలో సహాయం చేస్తున్న సింధూజ... సోఫాపై పెట్టిన గైడ్ పరిస్థితి కూడా దాదాపు అదే విధంగా వుంది.

★